విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 20, జూలై 2023

సాగు సాయం పదివేలు ప్రతి రైతుకు ఎకరాకు అందించాలి

విశాలాంధ్ర - శింగనమల : రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని శింగనమల సీపీఐ కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశంనిర్వహించారు. ఈ సమావేశం నియోజకవర్గ కార్యదర్శి జి.రాము అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చిన్నప్ప యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు పోడరాళ్ళ రవీంద్ర ,వెంకటేశు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీల్లపాల రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్ లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంచరణ్ యాదవ్,రామాంజనేయులు, బిఎస్పి జిల్లా నాయకులు రామాంజనేయులు, ముళ్ళా హుసేన్, నేసేమధు, గిరిజన సమైక్య నాయకులు అనుదీయ నాయక్ లు హాజరైనారు. మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు కాపాడేందుకు రైతుల అభిప్రాయాలను తీసుకొని విత్తన చట్టం తేవాలని, అన్ని రకాల విత్తనాలను ప్రభు త్వమే అందించేందుకు చర్యలు చేపట్టాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యని, రుణమాఫీ చట్టం చేసి, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల రూపాయల వరకు పెట్టుబడి సాయం కింద ఇవ్వాలని, రెండు ఎకరాల పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకుపదివేల రూపాయలు సాయం అందించాలన్నారు.డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు (సి2+50) అమలు చేయాలని.రైతులు కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవా లని. పెరుగు తున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఉపకరణాలు 90శాతంసబ్సిడీతోఅందించాలని,50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ అందించాలన్నారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనేఆలోచన ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్తును కొనసాగించాలని,వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలన్నారు. భూయజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతుల సమస్యలపై ఈ నెల 24తేది జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున రైతులతో మహా ధర్నా నిర్వహించబోతున్నామని, జిల్లా వ్యాప్తంగా రైతులందరు తరలిరావాలని కోరారు.రైతు సంఘం జిల్లా నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్,బయన్న, జిల్లా రైతు సంఘం నాయకులు గోపాల్,శేఖర,నవిన్ సిపిఐ నాయకులు గంగాధర,సుధాకర్,జోసెఫ్, లలితమ్మ, సంజీవరాయుడు, రామాంజనేయులు, చెన్నప్ప, అంజినేయులు, రైతు నేతలు తదితరులు పాల్గొన్నారు.

వరుణుడి కటాక్షం కోసం గాడిదలకు పెళ్లి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కార్తులు కాలక్రమంలో కరిగిపోతున్నా వరునుడి జాడ కనిపించకపోవడంతో రైతులు గాడిదలకు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఇలా చేస్తే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అనాదిగా వస్తున్న ఆచారం అని రైతులు అంటున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం చింతర్లపల్లి లో రైతులు గాడిదలకు పెళ్లి చేసి గ్రామంలో ఊరేగించారు. అదునుకు పదును పడకపోతే తమ భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని పంటలు సమృద్ధిగా పండవని, సంప్రదాయంగా వస్తున్న ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ లో పంటలు సాగు చేయాలంటే మరో 10 రోజులు పాటు వర్షాలు కురవకపోతే సమయం ఉండదని రైతులు అంటున్నారు. దేవుడు కరుణాకటాక్షాలతో సమృద్ధిగా కురవాలని వేడుకుంటున్నారు.

చిరు ధాన్యాలపై రైతులకు అవగాహన



విశాలాంధ్ర-ఉరవకొండ : చిరుధాన్యాలు మరియు పర్యావరణం పై జై కిసాన్ ఫౌండేషన్ సంస్థ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర హించారు. ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామంలో బుధవారం వివిధ రకాల పంటలు,పర్యావరణం పై అవగాహన కల్పిస్తూనే 80సంవత్సరాలు పైబడినటువంటి 15మంది విశ్రాంత రైతులను ఘనంగా సన్మానించారు.గ్రామసర్పంచ్ వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒంట్లో రకరకాల వ్యాధులు జబ్బులతో శతమవుతున్నటువంటి ప్రజలు మరియు రైతులు వారి కుటుంబ సభ్యులకు చిరుధాన్యాలు ద్వారా తయారుచేసిన ఆహారమే దివ్య ఔషధమని వివరించారు. రైతు సోదరులు ప్రత్యామ్నాయ పంటలుగా అర్థెకరాను కాలెకురాను ఒక ఎకరాను సిరి ధాన్యాలు పండించుకొని తినాలని విజ్ఞప్తి చేశారు..చిరుధాన్యాలే సిరి ధాన్యాలని వివరంగా వివరించారు.. అలాగే వర్షాలు రావాలంటే మొక్కలు నాటి ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించాలని, మొక్కలు నాటితే మొక్కలు వానలను పిలుస్తాయి కాబట్టి విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధి నాగమల్లి. అక్రాంత్ ఋషి,100 మంది రైతు సోదరులు పాల్గొన్నారు.

యువకుడి శవం లభ్యం

నాలుగు నెలల తర్వాత వీడిన మిస్టరీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : నాలుగు నెలల కిందట ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ యువకుడు ఊరి చివరన పొదల్లో బుధవారం శవమై కనిపించాడు. అనంతపురం జిల్లా కంబదూరు మండలం పి. వెంకటం పల్లి గ్రామంలో చరణ్(17)అనే యువకుడి శవాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. తల, మొండెం, ఇతర శరీర భాగాలన్నీ కుళ్ళిపోయి విడిభాగాలుగా కనిపోయించాయి. గ్రామంలో నాలుగు నెలల కిందట కనిపించ కుండా పోయిన చరణ్ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు వెళ్లి సంఘటన స్థలంలో పరిశీలించారు. తమ కుమారుడి దుస్తులను గుర్తించారు. చరణ్ వాడిన సెల్ ఫోన్ కూడా అక్కడే ఉండడంతో తమ కుమారుడేనని నిర్ధారించుకున్నారు. చరణ్ శరీర భాగాలను స్వాధీనం చేసుకుని ల్యాబ్కి పంపించారు. గ్రామానికి చెందిన గోవిందప్ప, గంగరత్నల కుమారుడు చరణ్ మిస్సింగ్ కేసు నాలుగు నెలల కిందట నమోదు కావడంతో తాజాగా మిస్టరీ వీడినట్లు పోలీసులు తెలిపారు. చిన్న వయసుకే ఇలా అర్ధాంతరంగా పడిన తమ కుమారుడి దీనగాధనుచూసితల్లిదండ్రులు కన్నీరు మున్నీ రుగా విలపించారు.

ఓటర్ లిస్ట్ సరిచూసుకుంటాం



విశాలాంధ్ర - యాడికి : ఓటరు లిస్టును మండలాల వారీగా సరి చూసుకునే కార్యక్రమం, ఈ నెల 21నుంచి ప్రారంభానికి ఆదేశించారని, అయితే వెంటనే సంబంధిత ఓటరు జాబితా షెడ్యూలు ప్రకటిస్తే మా పనులు ప్రారంభం చేసుకుంటామని వినతిపత్రంలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, దడియాల ఆది, గండికోట లక్ష్మణ్, భోగేశ్వర్ నాయుడు, విజయ్, మధురాజు, చంద్రశేఖర్ రెడ్డి, కోడూరు నీలకంతారెడ్డి,ఆంజనేయులు పాల్గొన్నారు.

నీళ్ల తొట్టెలో పడి చిన్నారి మృతి

విశాలాంధ్ర - గుంతకల్లు : నీళ్ల తొట్టెలో పడి చిన్నారి మృతి చెందిన ఘటన బుదువారం గుంతకల్లు దోనిముక్కల ఇంద్రమ్మ కాలినీలో చోటు చేసుకుంది.బాదితురాలి వివరణ మెరకు సరస్వతి కుమార్తె చిన్నారి లాస్య(10) ఇంటి దగ్గర ఆడుకుంటు పక్కనె ఉన్న నీళ్ల టోట్టిలో పడి మృతి చెందింది...ఈ విషయం తల్లి సరస్వతి ఆలస్యంగా తెలుకున్న లాస్యనూ తొట్టెలో తీసీ ప్రానాలు కాపాడుకోడానికి ప్రయత్నించగా అప్పటికె మృతి చెందినట్లు స్థానికులు తెలుపగా లాస్యానూ చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటీకె మృతి చెందినట్లు వైధ్యులు శ్రీనివాసులు తల్లికి తెలిపారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర - రాప్తాడు : మండలంలోని మరూరు గ్రామానికి చెందిన కంసలి వెంకటేష్ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందాడు. వైయస్సార్ బీమా పథకంలో భాగంగా తాత్కాలిక ఉపశమనం కింద ప్రభుత్వం తరపున వెంకటేష్ తల్లి శాంతమ్మకు రాప్తాడు జడ్పిటిసి పసుపుల హేమావతి బుధవారం రూ. 10,000 వేలు తక్షణ సాయం అందజేశారు. ఎస్సీ, బీసీ సెల్ మండల కన్వీనర్ నారాయణస్వామి, పసుపుల ఆది, సొసైటీ చైర్మన్ మరూరు కొండా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెల్ఫేర్ అసిస్టెంట్ నర సింహులు ఉన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ నరసింహులు మాట్లాడుతూ వైయస్సార్ బీమా మొత్తాన్ని కుటుంబంలో ఆర్థిక తోడ్పాటు వ్యక్తికి వర్తింప చేస్తారన్నారు.బీమా తీసుకునే వ్యక్తి బియ్యం కార్డులో సభ్యుడై ఉండాలన్నారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు సహజమరణం పొందితే రూ.లక్ష, 18నుంచి 70ఏళ్ల లోపు ఏదైనా ప్రమాదంలో మరణించినా లేదా అంగవైకల్యం సంభవించినా రూ.5లక్షలు వైఎస్సార్ బీమా అందజేస్తారన్నారు. పథకానికి సంబంధించిన సందేహాల్ని నివృత్తి చేసుకునేందుకు155214టోల్ఫ్రీనెంబర్అందుబాటులోఉంచారన్నారు.

బిజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ఇండియా కూటమి లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రానున్న ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించడమే లక్ష్యంగా ప్రతిపక్షపార్టీలు ఏకమౌతున్నాయని దేశ వ్యాప్తంగా ఎన్డీయే కూటమికి నూకలు చెల్లినట్లేనని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. సీపీఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నిర్వహించారు. ఆపార్టీ కార్యవర్గ సభ్యుడు లింగమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామని కేంద్రంలో తమ ప్రభుత్వమే అధికార బాధ్యతలు చేపడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించు కోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నేడు 39 పార్టీల ప్రతినిధులతో ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సారథ్యంలో ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అయితే ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా 15 ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు ఇప్పటికే బీహార్ రాష్ట్రం పాట్నా లో సమావేశమయ్యారని గుర్తుకు తెచ్చారు.నేడు బిజేపీ పాలనలో చెలరేగి పోతున్న మతోన్మాద హింసాకాండకు వ్యతిరేఖంగా దళితులు,గిరిజనులు, మైనారిటీల పై జరుగుతున్న మారణకాండను ఖండిస్తూ బెంగళూరు లో ఈ సారి ఏకంగా 26 పార్టీల ప్రతినిధులు సమావేశమయ్యారని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈనేపథ్యంలో ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంతో బిజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదని ఏకరువు పెట్టారు. ఎన్డీయే కూటమిపై ఇండియా కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బెంగుళూరు సమావేశంలో చెప్పినట్లు జాఫర్ అన్నారు.మతోన్మాద శక్తులను ఓడించేందుకు ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇంక్లూసివ్ అలయన్స్ పేరుతో ఇండియా కూటమిని ఏర్పాటు చేయడం ప్రతి పక్ష పార్టీలకు శుభపరిణామమని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలోనే దేశంలో ఆర్థిక రాజధాని ముంబై నగంలో మరో సమావేశం ఇండియా కూటమి జరుపుతోందన్నారు. దేశంలో ప్రజా స్వామ్య హక్కులను కాపాడేందుకు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆపార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 16నుండి సెప్టెంబర్ 6వరకు బస్సు యాత్ర ఉంటుందన్నారు. గతంలో తుంగభద్ర జలాశయం నుండి శ్రీకాకుళం వరకు సీపీఐ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటి ప్రాజెక్టుల పరిశీలన చేయడం జరిగిందని గుర్తుకు తెచ్చారు. రాయలసీమ ప్రధాన నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సీపీఐ అనేక కార్యక్రమాలు చేపట్టిందని దశల వారీ ఉద్యమంలో భాగంగానే బస్సు యాత్ర చేపడుతున్నామన్నారు. అనంతపురం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని,అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, సమాంతర కాలువను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఏళ్ళ తరబడి కరువు కాటకాలతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్న అనంతపురం జిల్లాను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. సెప్టెంబర్ 1,2 తేదీల్లో బస్సు యాత్ర అనంతపురం జిల్లాకు చేరుతుందన్నారు.గుత్తి, గుంతకల్లు,ఉరవకొండ, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో రోడ్ షో తోపాటు బహిరంగ సభలు నిర్వహిస్తున్నామన్నారు. చివరిగా జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అటు దేశంలోను ఇటు రాష్ట్రంలోనూ జరుగుతున్న విపరీత పరిణామాలను ప్రజలకు తెలియజేసీ వారిని చైతన్య పరిచేందుకు సీపీఐ రాష్ట్ర నాయకత్వం బస్సు యాత్ర చేపట్టిందన్నారు.2024 ఎన్నికల్లో బిజెపితో పాటు జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా యాత్ర నేపద్యంలో రోడ్ షోలు, బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి,మల్లికార్జున,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే స్ఫూర్తి చదువుల దీప్తి సాకే భారతి

విశాలాంధ్ర - శెట్టూరు : అంబేద్కర్ అక్షరీయుం ఆధ్వర్యంలో శ్రీమతి డాక్టర్ సాకే భారతికి ఘన సన్మానం అనంతపురం జిల్లా సింగనమల మండలం రెండు మూడు వందల గడపలున్న వర్షాధారిత కర్షకుల నాగుల గుడ్డం అనే గ్రామంలో స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నా రిజర్వేషన్ల వల్లే దేశ ప్రగతి ఆగిపోయిందని, ఏడ్చి చచ్చే చోట అభివృద్ధి అనే పదం కూడా తెలియని కుటుంబ నేపథ్యంలో రెండు సెంట్ల స్థలంలో నాలుగు సిమెంట్ దిమ్మెలు గోడలుగా పాత పేలికే వాకిలిగా పంచభూతాలు దయ చూపే పైకప్పుతో రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాన్ని రైతు కూలీగా నెట్టుకొస్తూ, తాను ఉన్నత విద్యని అభ్యసిస్తున్నానని, తెలిస్తే తోటి మహిళా లోకం చెవుళ్ళ కొరుకుళ్ళ నిందలను తోసిరాజని, చిరిగిన చొక్కాయైనా వేసుకో ఓ పుస్తకం కొనుక్కో అన్నట్లు మాసిన రెండు జతల గుడ్డలతోనే నెట్టుకొస్తూ విద్యాగంధాన్ని తనింటి వాసంగా మార్చుకొని స్త్రీలకు పెళ్ళి పిల్లలతోనే జీవితం అంతమైపోదని, నిరూపించి సాటి మహిళలకు మార్గదర్శినిగా నిలుస్తూ పట్టణాల్లో సకల సౌకర్యాల మద్య వుంటూ కూడా తమకు చదువుకోవడానికి ఆ సౌకర్యాలు లేవు ఈ వసతుల్లేవని దేబరించే నేటి సమాజ పోకడల్లో తన రెక్కల కష్టం భర్త ప్రోత్సాహంతో అదీ ప్రత్యేకించి కులం అవినీతి భందు ప్రీతి భజనపరులకు దొంగ థీసీసుల ఆశీస్సుల డాక్టరేట్లు ఇప్పించు"కొనే హీన దీన ఘనత వహించిన మా కృష్ణదేవరాయ యూనివర్శిటీలో యాభై యేళ్ళ తర్వాత అనంత సీమలో పడిన ముంగారు వానలకు మనువు కుల భూమి అట్టడుగు పొరల్ని భూకంపంలా చీల్చుకొని ప్రేలిన అగ్ని పర్వతపు లావాలా వెలువడిన స్వాభిమాన విద్యా వెలుగుల రత్నం శ్రీమతి డాక్టర్ సాకే భారతికి అంబేద్కర్ అక్షరీయం తరపున స్వగ్రామం కు వెళ్లి ఘనంగా అభినందనలు తెలియజేశారు. అంబేద్కర్ అక్షరీయుం టీం శేషగిరిరాయుడు, చాలమూరు రాజగోపాల్, గోరంట్ల పీరా సాబ్, సాకే శ్రీహరి మూర్తి, ఎమ్మెస్ రాయుడు, సురేష్ ప్రదీప్, గురు, శ్రీధర్, మైలరికుమార్ నారాయణస్వామి పాల్గొన్నారు.

రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని చేతి వృతిదారుల సమాఖ్య రాష్ట్ర నాయకుడు లింగమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్లో రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ తమ వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకులు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా వుండాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రజకులు పనిచేసే పరిసర ప్రాంతాల్లో వారికి భద్రత కరువైందని ఏకరువు పెట్టారు.రజకులకు దోభిఘాట్లను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని నీటి సౌకర్యంతోపాటు విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు.రజకుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారికి అందాల్సిన పథకాలు అందడం లేదని అసహనం వ్యక్తం చేశారు.ఈ నెల 21 జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగబోయే రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సుకు 26 జిల్లాల నుండి రజకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వృత్తి దారులందరూ హాజరై సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడునాగప్ప, సహాయ కార్యదర్శి ధనంజ య,జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, నాయకుడుపెయింటర్భూషణ పాల్గొన్నారు.

శింగనమల : రజకుల సమస్యలపై అనంతపురం నగరంలో ఈనెల 21వ తేదిన రజక వృత్తిదారుల సమా ఖ్య రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నారని, ఈ సదస్సును విజయవంతం చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య మండల అధ్యక్షులు పెద్ద రంగయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రజకులను నాయకులు పెత్తందారులు వారి అవసరాలకు మైలను శుభ్రం చేయుటకు మాత్రమే వినియోగించుకుంటున్నారని మండి పడ్డారు. రజకులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న రజకులం తా 21వ తేదిన అనంతపురం నగరంలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళల జోలికొస్తే ఖబర్దార్

విశాలాంధ్ర - కళ్యాణ దుర్గం : రాష్ట్రంలో మహిళల పట్ల వికృత చేష్టలు చేస్తున్న వారిపై ఐపీసీ సెక్షన్ ప్రకారం కేసులు పెట్టకుండా వైసిపి సెక్షన్లు అమలు చేస్తున్నారని తెలుగు మహిళ నాయకురాలు మండిపడ్డారు. బుధవారం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వందలాది మంది తెలుగు మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి టీ సర్కిల్ వరకు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. తెలుగుమహిళా రాష్ట్ర కార్యదర్శి, కళ్యాణదుర్గం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామలక్ష్మి, శెట్టూరు మాజీ ఎంపీపీ మానసలు మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి పాలనలో మహిళలపై వేధింపులు దాడులు రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయన్నారు. మహిళలను అణిచివేయాలని చూస్తే వైసిపి పార్టీ కేరాఫ్ అడ్రస్ బంగాళాఖాతమేనని హెచ్చరించారు. మహిళలందరూ ఒక శక్తిగా మారి సైకో జగన్ రెడ్డిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే మహిళా అభివృద్ధికి పెద్ద వేశారని తెలిపారు.తెలుగు మహిళ నాయకురాలు లక్ష్మీ, నిర్మల, రమ్య, శెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల నుండి వచ్చిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : మదనపల్లి ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ, కళాశాలలో ఈఈఈ విభాగం విద్యార్థులు ముడివెడు లోని సోలార్ పవర్ ప్లాంట్ను బుధవారం సందర్శించారు. పవర్ ఉత్పత్తి, వినియోగం, నియంత్రణ మొదలగు సబ్ స్టేషన్, కంట్రోల్ రూమ్ అంశాలపై విద్యార్థులకు సైట్ ఇన్చార్జి దినేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డా. రామ్నాథ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ : డెంగ్యూ నివారణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఉరవకొండ మండలం రాయంపల్లి గ్రామంలో బుధవారం ఆరోగ్యసిహెచ్ఓనాగరంగయ్య, సూపర్వైజర్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమ కాట వలన వచ్చే జ్వరాల గురించి తెలియజేసేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.పగటి పూట కుట్టే టైగర్ దోమ కాటు వలన డెంగ్యూ జ్వరం వస్తుందని డెంగ్యూ జ్వరం వస్తే తలనొప్పి,వొళ్ళు,కీళ్ళ కండరాల నొప్పులు కాంటిలోపల ఎర్రగా మారి కనుగుడ్డు అటూ ఇటూ తిప్పలేక పోవడం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.సచివాలయ ఏఎన్ఎం సలీమా బేగం,ఎంఎల్ హెచ్ వి రూపా,హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్కార్యదర్శిమహేష్,సిఓభగవాన్దాస్,ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల జీతాలు ఇచ్చేవరకు పోరాటం సాగిస్తాం

విశాలాంధ్ర-గుంతకల్లు : గత నాలుగు నెలలుగా రెడ్డి ఏజెన్సీ మున్సిపాలిటీ క్లాప్ ఆటో డ్రైవర్స్కు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని బుధవారం క్లాప్ డ్రైవర్స్ విధులకు బైకట్ చేశారు.ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఉదయం క్లాప్ ఆటో డ్రైవర్ తో చర్చించారు. అదేవిధంగా క్లాప్ ఆటో డ్రైవర్ల తరపున సిపిఐ పట్టణం కార్యదర్శి గోపీనాథ్ కమిషనర్ తో వారి సమస్యలపై చెప్పుకున్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ..మున్సిపల్ కమిషనర్ దృష్టికి కార్మికులు పది రోజుల క్రితం వినతిపత్రంలో తెలియజేశారు.కానీ ఫలితం లేకపోవడంతో కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్ల జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ జె పి స్కూల్ వెనకాల పక్కన ఉన్న క్లాప్ ఆటోల ను పార్కింగ్ చేసే స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ క్లప్ ఆటోల యూనియన్ కార్యదర్శి. మాతయ్య చిన్న అధ్యక్షతన క్లాప్ ఆటోలను బందు చేసి నిరసన తెలపడం జరిగిందన్నారు.మున్సిపాలిటీ కి సంబంధించి 37 వార్డులలో చెత్తను సేకరించి దంపింగ్ యార్డ్ కి క్లాప్ ఆటో ద్వారా చెత్తను బయటకు ప్రతి దినం చేరవేసేవారు కానీ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాల ఇవ్వకపోగా వారికి సంబంధించిన బెనిఫిట్స్ గాని రెడ్డి ఏజెన్సీ నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ,ఏఐటీయూసీ మాజీ సహాయ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రగుల్ కమిటీ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ఈ నెల 26 న విజయవాడలో జరగనున్న ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులతో కలసి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర సంయుక్తంగా మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు.ఉద్యోగ, కార్మికుల సమస్యలు దిశగా చర్యలు చేపట్టే పరిస్థితి కనబడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగులకు 45శాతం ఫిట్మెంటుతోపాటు పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తామని నమ్మబలికిన రాష్ట్ర ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్ 2ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొవిషన్ డిక్లేర్ చేయాలని,చనిపోయిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఈపీఎఫ్ నుంచి జిపిఎఫ్ గా ఉద్యోగులందరికీ మార్పు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై ఈ నెల 26న విజయవాడలో నిర్వహించబోయే రాష్ట్ర సదస్సులో ఉద్యోగులు,కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, సిఐటియు జిల్లా నాయకులు నాగభూషణ, ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ డిస్కం రాష్ట్ర అధనపు కార్యదర్శి ఇబ్రహీం,జిల్లా నాయకులు చంద్ర,తిమ్మరాజు,నల్లప్ప,బాలు,నారప్ప,రమేష్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(బి-1829) రీజనల్ అధ్యక్షుడు నబీరసూల్,కార్యదర్శి మారుతికుమార్, నాయకులు జిలాన్, రమాదేవి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-గుంతకల్లు : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని టిడిపి వాల్మీకి సాధికార జిల్లా అధ్యక్షులు దాసరి ప్రతాప్ నాయుడు విమర్శించారు. బుదవారం పట్టణంలోని మూడో వార్డులోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిక అధ్యక్షుడు పూల నాగరాజు ఆదేశాల మేరకు వాల్మీకి సాధికార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాల్మీకి సాధికార పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేసే విషయమై తీవ్ర అన్యాయం చేసింది మరలా ఈ రాష్ట్రంలో వాల్మీకులకు న్యాయం జరగాలంటే అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే వాల్మీకులు బాగుపడతారని వాల్మీకులందరు మేలుకో అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికారిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం 6వెంకట్ రెడ్డి పల్లెలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం యొక్క కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.అధికారులు వంశీకృష్ణ, భార్గవ, తాహసిల్దార్ స్వర్ణలత, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మమ్మ, ప్రజా ప్రతినిధులు, ఇతర మండల స్థాయి అధికారులకు, అదేవిధంగా కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 20, జూలై 2023

ఇంటి స్థలం కోసం సెల్ టవర్ ఎక్కిన యువకుడు

విశాలాంధ్ర-కొత్తచెరువు: తన అనుభవంలో ఉన్న ఇంటి స్థలాన్ని మరొకరికి రెవిన్యూ అధికారులు పట్టా ఇచ్చారని ఇందుకు నిరసనగా మైలేపల్లి గ్రామంలో బుధవారం ఉదయం సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మైలేపల్లి గ్రామానికి చెందిన ఎరికల నారాయణస్వామి కుమారుడు శివ తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని అదే గ్రామానికి చెందిన అంగనివాడ టీచర్ వనిత కు 2006 సంవత్సరంలో తమకు తెలియకుండా అప్పటి రెవిన్యూ అధికారులు పట్టా ఇచ్చారన్నారు. ఇప్పుడు ఇల్లు నిర్మించుకోవాలని, ఆ స్థలం వద్దకు వెళితే ఆ స్థలం మాదని అంగనవాడి టీచర్ వారికి తెలియచెప్పింది. దీనితో రెవిన్యూ అధికారులు తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని వేరొకరికి ఎలా ఇచ్చారని, ఆ పట్టాను రద్దు చేసేవరకు సెల్ టవర్ దిగనని, సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులకు తెలిపారు. పలుమార్లు ఈ సమస్యను పరిష్కరిస్తామని, టవర్ పైన ఉన్న వ్యక్తితో పోలీసులు మాట్లాడి ఆయనకు సర్దిచెప్పి కిందికి దింపి పోలీస్ స్టేషన్ కి తరలించారు. వెంటనే వారికి పట్టా రద్దుచేసి తమకు ఇవ్వాలని ఆయన కోరారు. తాహసిల్దార్ రామాంజనేయులు రెడ్డిని వివరణ కోరగా 2006లో వనితకు ఈ ప్రభుత్వ భూమిని ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోగా వారికి రెండున్నర సెంటు స్థలాన్ని అప్పటి రెవిన్యూ అధికారులు ఇచ్చారన్నారు. ఈ స్థలంపై ఆయనకు ఎలాంటి హక్కు లేదని ఆయన తెలిపారు.

మిషన్ రాయలసీమ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర -అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బుధవారం టిడిపి తెలుగు యువత మండలా ధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యా ర్థుల మధ్య కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నిరుద్యో గులకు మంచి చేయాలనే ఉద్దేశంతో 30 రోజులపాటు కాలేజీలలో విద్యా ర్థులకు ప్రజల వద్దకు ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు డిక్లరేషన్ గురించి వివరిం చి,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవ కాశాలు కావాలన్న ఉద్దేశంతో నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నా రు.నాయకులు నాగేంద్ర ఆదినారా యణ రెడ్డి,మూ ర్తి,రామ్మోహన్, అశోక్ సుధాకర్ హరీష్ దివాకర్ కిషోర్, పాల్గొన్నారు.

స్థలాలు అడిగితే అరెస్ట్ చేయడం దారుణం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడానికి వ్యాపారుల తరుపున స్థలాలు అడిగిందానికి సిపిఐ పార్టీ నాయకులను దౌర్జన్యంగా అరెస్టు చేయడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ హిందూపురం పట్టణంలో జరిగిన సంఘటన పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో గత కొన్నేళ్లుగా ఎంతో మంది చిరు వ్యాపారాలు ఫుట్ పాత్ ల పైన తీవ్రఅసౌకర్యాల నడుమ వ్యాపారాలు చేసుకోలేకపోతుండడంతో వారికి అనుకూలంగా స్థలాలు కేటాయించాలని సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ నాయకులు చిరు వ్యాపారాలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు వ్యాపారులకు న్యాయం చేయకుండా వారికి అనుకూలంగా వ్యవహరించిన సిపిఐ నాయకులను దౌర్జన్యంగా స్టేషన్ తీసుకెళ్లి అరెస్ట్ చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు నిత్యం ప్రజల సమస్యల కోసం పోరాడే సిపిఐ నాయకులను పోలీసులు తమ అక్రమ కేసులు బనాయించి స్టేషన్లకు తీసుకుపోవడం చాలా అమానుషమని ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పోలీస్ తీరుపై విచారం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం చిరు వ్యాపారులకు తక్షణమే ప్రభుత్వ స్థలాలు కేటాయించి తద్వారా షెడ్లను నిర్మించి వారికి శాశ్వత వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వేమయ్యయాదవ్ డిమాండ్ చేశారు , లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేము చిరు వ్యాపారస్తులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని నూతన మున్సిపల్ కాంప్లెక్స్‌లో చిరు వ్యాపారస్తులకు స్థలాలను కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టి పల్లి వినోద్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. అది తెలుసుకున్న చిరు వ్యాపారస్తులందరూ హిందూపూర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని వినోద్ కుమార్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హిందూపురం పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బాబు, చలపతి, ఫక్రుద్దీన్, వెంకటేశప్ప, చిరు వ్యాపారస్తులు రాధమ్మ, శ్రీరాములు, గంగాధర్, అనిల్, రేఖ, మురుగ, నాగరాజ్, అంజి, అమ్ములు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ముళ్ళ చెట్ల ప్రమాదాల నుండి రక్షించండి

విశాలాంధ్ర-అమడగూరు: మండల లోని చిన్నగానిపల్లి పంచాయితీ నరసన్న గారి పల్లి గ్రామపంచాయతీలోని విద్యార్థులు, ప్రజలు బుధవారం మీడియాతో మాట్లాడుతూ మా గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్ళ చెట్లు వేపుగా పెరగడం వలన రోడ్డు మార్గం కనిపించలేదని పాఠశాలల బస్సులు గాని, ఆర్టిసి బస్సులు గాని మా గ్రామంలోనికి రావాలంటేనే భయపడుతున్నారని దీని కారణంగా మేము ప్రతి రోజు బడికి రెండు మైళ్ళ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుందని మా చదువులకు ఆటంకం కలుగుతోందని గ్రామ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్ల కారణంగా ద్విచక్ర వాహనంలో ప్రయాణించేవారు రోడ్డు కనిపించక ఒకే నెలలో నలుగురు వ్యక్తులు యాక్సిడెంట్ పాలయ్యారని, కాళ్లు చేతులు విరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని, విషయాన్ని పంచాయితీ కార్యదర్శి కి, సర్పంచ్‌కి అనేకసార్లు మా గోడు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని, పంచాయితీలో నిధులు ఏమాత్రం లేవని, మా సొంత నిధులతో పనులు చేయించాల్సిన కర్మ మాకు పెట్టలేదని, మీకు దిక్కున చోటుకు పోయి చెప్పుకోమంటున్నారని గ్రామస్తులు, విద్యార్థులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా పై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామానికి పోవు రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి, రోడ్డు ప్రమాదాలను నివారించి, బస్సుల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరారు.

విద్యార్థులకు సౌకర్యాలు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-పరిగి: విద్యార్థులకు పాఠశాల నందు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి ఆదేశించారు. బుధవారం నాడు మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారితో ఎం ఆర్ సి లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల నందు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు వసూలు చేయాలని, పాఠశాల నందు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

వాలంటీరీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని రావులచెరువు, రేగాటిపల్లి సచివాలయంలో గల గ్రామ వాలంటీరీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుండి 20 ఐదవ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు నవరత్నాలను ప్రజలకు దరి తీర్చడానికి గ్రామ వాలంటీర్లు ఎంతో అవసరమని తెలిపారు. నిరుద్యోగులకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. మెరుగైన ఇతర ఉద్యోగాలు వచ్చేవరకు గ్రామ వాలంటీర్లుగా సమాజాన్ని సమాజ సేవ దృక్పథంతో పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ వాలంటీర్లు 50 కుటుంబాలకు గ్రామపంచాయతీ తో అనుసంధానం చేసి ప్రభుత్వ పథకాల లబ్ధిని వారి ఇంటి దగ్గర ఎప్పటికప్పుడు చేర్చాలని తెలిపారు. గ్రామ వాలంటీర్లుగా అర్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారై 35 సంవత్సరాల దాటని వారు మాత్రమే అర్హులని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయని మహిళలకు దాదాపు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. గౌరవ వేతనము గరిష్టముగా 5000 రూపాయలు నెలకు ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గలవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

యశోద కాన్సెప్ట్ స్కూల్లో క్యాబినెట్ ఏర్పాటు

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో

బుధవారం క్యాబినెట్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ బుధవారం పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులను గ్రూపులుగా విభజించి నూతన ఎస్పిఎల్, ఏఎస్పి ఎల్ను నియమించడం జరిగిందన్నారు.అనంతరం వారి చేత ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ రాజా చే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు కూడా వైభవంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఆ తర్వాత సాహిత్య, సాంస్కృతిక, క్రీడలు, క్రమశిక్షణ యందు కెప్టెన్, వైస్ కెప్టెన్లు ఎలా ఉండాలి? అనే విషయాన్ని కూడా వివరించారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని, ఈ పాఠశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని,ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు తెలిపారు. ప్రిన్సిపాల్ అనూప్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ,బోధ నేతర బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - ధర్మవరం : ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వములో విలీనం చేసి వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచి పిఎఫ్ హైయర్ పెన్షన్ ద్వారా అధిక పెన్షన్ రావడానికి కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం ధర్మవరం డిపో ఆర్టీసీ ఉద్యోగులు అందరూ కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశులు, హెడ్ క్లర్కు ప్రేమ్ కుమార్, అకౌంటెంట్ ఓబులేసు, ఎంసీ. వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రతినిధులు నాగార్జున రెడ్డి, మధుసూదన్, నాగేంద్ర, ఈశ్వర ప్రసాద్ సీనయ్య ముత్యాలప్ప గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు యూనియన్ నాయకులు, డిపో కార్మికులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం వారు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వామపక్ష అఖిలపక్ష ప్రజా రాజకీయ ప్రజా సంఘాల నాయకులు బుధవారం డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డికి ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇర్షాద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, ఎస్ఎఫ్ఐఎస్ ఎఫ్.జిల్లా నాయకులు ప్రదీప్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ప్రభుత్వా నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు అని, వారి యొక్క పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేని స్థితిలో ఉన్నాయని, లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారనీ, కాబట్టి వారిపై చర్యలు తీసుకొని,ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని, పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల భారాన్ని తగ్గించగలరని వారు తెలిపారు. ఈ యొక్క ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యంపై పలుమార్లు మేము వినతి పత్రాల ద్వారా విద్యాశాఖ

అధికారులకు విన్నవించుకున్నా కూడా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం జరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మీరైనా విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని అదే విధంగా ప్రైవేట్ విద్యా సంస్థలు కొమ్ముగాస్తున్నటువంటి విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్, పట్టణ నాయకులు నంద కిషోర్, త్రివిక్రమ్,ప్రకాష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుమలేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా మెనూ ప్రకారం వండి పెట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఆదేశించారు, ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వద్ద కు పరిశీలన కోసం విచ్చేసిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు, అనంతరం ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌తో జగనన్న విద్యా దీవెన కిట్ల పంపిణీ కార్యక్రమం ఎలా జరిగిం ది? ఎంతమంది విద్యార్థులకు ఇచ్చారు, ఎన్ని కిట్లు సరఫరా అయ్యాయి తదితర వివరాలను ప్రశ్నించగా ప్రధానోపాధ్యా యుడు సరైన సమాధానం ఇవ్వకుండా తడపడటంతో జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు, అనంతరం కార్యాలయంలోకి వెళ్లి రికార్డులను రిజిస్టర్లను

పరిశీలించారు, 6 9తరగతులకు సంబంధించి ఎన్రోల్మెంట్ తక్కువ ఉందని,మరింత పెంచాలన్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి, తహసిల్దార్ రంగనాయకులు, మండల విద్యాధికారి -2 గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర-ధర్మవరం : నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నేతన్న నేస్తం 24 వేల రూపాయలు ఐదవ విడత సందర్భంగా ధర్మవరంలో చేనేత లబ్ధిదారులతో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు ఇన్చార్జులు ప్రజలతో భారీ ర్యాలీని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు."జై జగన్-జై కేతిరెడ్డి"అన్న నినాదాలతో ర్యాలీ మార్మోగింది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి పట్టణంలోని వివిధ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు చేస్తున్న సంక్షేమ పథకాల వివరణకై, లబ్ధిదారులకు ప్రజలకు ఈ ర్యాలీని కేతిరెడ్డి నిర్వహించారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులు కు అన్యాయం జరిగితే ధర్మారం పట్టణంలో చేనేత కార్మికులను ఆదుకునేందుకు 37 రోజులు దీక్ష చేయడం జరిగిందని, ఇందుకు సంఘీభావంగా మద్దతు పలుకుతూ, ఆనాటి ప్రతిపక్ష నాయకులు జగన్ మోహన్ రెడ్డి హాజరు కావడం, చేనేత కార్మికులకు పూర్తి దశలో న్యాయం జరిగిందని వారు తెలిపారు. చేనేత కార్మికులకు నేతల నేస్తం రూపకల్పన ఈ ధర్మారం నుండే ప్రారంభం కావడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. నేడు నేతన్న నేస్తం పథకం చేనేత కార్మికులకు ఒక వరం లాగా మారిందని తెలిపారు. 12,000

మంది చేనేత కార్మికులకు ఇంటి పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని, అదే విధంగా మగ్గానికి కావలసిన పరికరాలను కూడా సబ్సిడీతో కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. నేతలను ఆదుకునేది కేవలం ఒక వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరు నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, కో ఆప్షన్ నెంబర్లు, వైయస్సార్సీపి నాయకులు కాచర్ల అంజి, శుభాన్ భాష, వార్డు కౌన్సిలర్లు ఇంచార్జ్ నాయకులు చేనేత నేతన్న నేస్తం లబ్ధిదారులు వేల సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఈ ర్యాలీ విజయవంతం పట్ల ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

సీనియర్ లు జూనియర్ లు అనే తారతమ్యాలు లేవు

విశాలాంధ్ర - అగళి : తెలుగుదేశం పార్టీ లో సీనియర్ జూనియర్ లు అనే తారతమ్యాలకు తావులేదని పార్టీ కి అందరు సమానమేనని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రొళ్ళ అగళి మండలాల క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలకు రోళ్ల లక్ష్మి ప్యాలేస్ లో బుధవారం ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేసి రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఎస్ (రియల్ టైం స్ట్రాటజీ) ఓటర్ వెరిఫికేషన్ ఐ టి డి పి టెలిగ్రామ్ బాట్ టెక్నాలజీని ప్రతీ ఒక్క కార్యకర్త ఉపయోగించుకోవాలని నియోజకవర్గ కోఆర్డినేటర్లు రామకృష్ణ, శివకుమార్ కాంతరాజు పార్లమెంట్ కో ఆర్డినేటర్ రమణ ప్రత్యేకంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగలి జడ్పీటీసి ఉమేష్, రొళ్ల

అగళి మండలాల కన్వీనర్లు దాసిరెడ్డి, కుమారస్వామి, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, మండల ప్రధాన కార్యదర్శులు ఈరన్న, జయన్న, మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు భరత్, యువ నాయకులు ఆనంద్, మాజీ సింగిల్ విండి అధ్యక్షులు శ్రీనివాస్, అగలి, రొళ్ళ మండలాలకు చెందిన క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైద్యాధికారులు లేక రోగులు ఇక్కట్లు

విశాలాంధ్ర - ఎన్‌పీ కుంట: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు లేకపోవడంతో రోగులు ఇక్కట్లు పడ్డారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇరువురు డాక్టర్లు ఆస్పత్రిలో లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైద్యం కోసం సుమారు 60 మందికి పైగానే రోగులు ఆసుపత్రికి వచ్చారు వారందరూ ఫార్మసిస్ట్, నర్స్ ఇచ్చిన మందులు తీసుకుని డాక్టర్ లేడంటూ పేర్కొంటూ వెను తిరిగిన పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు ఆనంద వర్ధన్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమావేశానికి తరలివెల్లగా, మరోవైద్యాధికారి ఆసియా వ్యక్తిగత సెలవు పై హాజరు కాలేదని వైద్య సిబ్బంది వివరించారు. మండల కేంద్రమైన నంబుల పూలకుంటలో ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలో ఇంకే స్థాయిలో ఉంటాయో చెప్పనక్కర్లేదని వైద్యం కోసం వచ్చిన రోగులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వం డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు గ్రామాలలో డెంగ్యూ మాసో త్సవాలను నిర్వహించమని ఆదేశాలు ఇచ్చిన ఇంతవరకు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో నిర్వహించలేదని గ్రామీణల నుండి ఆరోపణలు వస్తున్నాయి. విష జ్వరాలు వ్యాపించకుండా ఉండేందుకు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉన్న ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి కారణాలు ఏమిటనేవి అర్థం కావడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది సైతం తూ తూ మంత్రంగానే విధులకు వస్తున్నారే తప్ప సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పించిన దాఖలాలు లేవని ప్రజలు వివరిస్తున్నారు. అదేవిధంగా చిన్నారులకు ఇచ్చే వ్యాక్సిన్ ల కోసం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని మహిళలు పేర్కొంటున్నారు. అయితే గతంలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్లు ఇవ్వాలంటే గ్రామానికి , ఇంటికి వచ్చి వ్యాక్సిన్లను పిల్లలకు వేసేవారని తెలిపారు. మండల కేంద్రంలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలంటే సచివాలయానికి వెళ్లి రావాల్సిన దుస్థితి ఉందన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్లు ఇచ్చేవారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని హాస్పిటల్ లో ఇరువురు వైద్యులు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పథకంలో అవినీతి

- పనులకు వెళ్లకుండానే బిల్లులు మంజూరు
- సర్పంచ్ ఫిర్యాదు చేసిన చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - బుక్కపట్నం: ప్రభుత్వము నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమ. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామ సర్పంచ్ జ్యోతి, వైసిపి నాయ కులు ఇంద్రజిత్ రెడ్డి ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు చేపట్టలేకపోతున్నారు ఈ విషయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఫోర్జరీ సంతకాలతో జాబ్ కార్డు సృష్టించి పనులకు వెళ్లకుండానే నిధులను దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. గ్రామంలో దొంగ జాబ్ కారణం సృష్టించి ఫీల్డ్ అసిస్టెంట్ వారితో కమ్మక్కై డబ్బులు జమ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. పనులకు వెళ్లకుండానే నెల నెల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, నిజమైన కూలీలకు మోసం జరుగుతున్నదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ సహాయ ంతో నెలనెలా డబ్బులు జమ చేసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిని నివారించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని అన్ని వార్డులలో ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను డబుల్ ఓట్లను గుర్తించి వాటిని తొలగించే దిశగా అధికారుల దృష్టికి తీసుకొని రావాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం చిలకం వారి స్వగృహంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు బూత్ లపై సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధ్యతగా అర్హులైన వారిని ఓటర్ జాబితాలోకి చేర్పించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు. 104 బూతులకు ఓటర్ పరిశీల సభ్యులుగా పార్టీ నాయకులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకరికి రెండు ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు ఇంకను తొలగించలేకపోవడం, డబుల్ ఎంట్రీ లాంటివి తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రజా సమస్యల కొరకే జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆ కార్యక్రమాలను గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫలిత ఉంటుందని ప్రత్యేక అధికారి చాంద్ బాషా, జిల్లా నోడల్ అధికారి శివారెడ్డి, ఎంపీడీవో సౌజన్యకుమారి విస్తరణాధికారి మమతా దేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని తుమ్మల గొట్లూర్ గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. తుమ్మల లో సర్పంచ్ ఈశ్వరమ్మ, పుల్లమ్మ ఉప సర్పంచ్ దివాకర్ రెడ్డి, ఎంపీటీసీ చెన్న కృష్ణమ్మ గొట్లురు సర్పంచ్ రమాదేవి, ఆధ్వర్యంలో జరిగింది. గత ఏడు రోజులుగా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సర్వీసులను గూర్చి వివరించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మలలో మండల ప్రత్యేక అధికారి చాంద్ బాషా, డి ఎల్ డి వో శివారెడ్డి, విస్తరణాధికారి మమతా దేవి, ఎంపీడీవో సౌజన్యకుమారి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. తుమ్మలలో 912 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గొట్లూరు లో1,191 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోట్లురు మారుతి, పిట్టా నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మురళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పెనుకొండ: విజయవాడ బిసి భవన్ లో బుధవారం

మధ్యాహ్నం రాష్ట్ర వాల్మీకి/ బోయ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన వైసిపి నేత పొగాకు రామచంద్ర ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. బీసీ కార్పొరేషన్ ఎండి చంద్రశేఖర్ రాజు రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్ర చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వైసీపీ నాయకులు, వాల్మీకి సంఘం నేతలు పొగాకు రామచంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్ర రెండేళ్ల పాటు కొనసాగు తారు. 56 బిసి కులాల కార్పొరేషన్ కోఆర్డినేటర్ ప్రవీణ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు, కృష్ణ, గుంటూరు జిల్లాల వాల్మీకి నేతలు, నియోజకవర్గానికి చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గురుకులంలో విద్యార్థి సంఘం నాయకులు

విశాలాంధ్ర-లేపాక్షి: మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాలను బుధవారం మధ్యాహ్నం విద్యార్థి సంఘం నాయకులు సందర్శించారు. పాఠశాలలో మరుగుదొడ్ల పరిశుభ్రత విద్యార్థుల ఆదృశంపై ప్రత్యేక దృష్టి ఉంచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో వైస్ ప్రిన్సిపల్ తో వారు మాట్లాడుతూ వందల మంది విద్యార్థులు ఉన్నచోట ప్రిన్సిపల్ స్థానికంగా నివాసం ఉండాలని దీనితోపాటు ఉపాధ్యాయ సిబ్బంది కూడా అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారు తెలిపారు. దూర ప్రాంతాల నుండి విద్య కోసం వచ్చే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి నాగభూషణం బాబావలి అభిషేక్ నాయకులు పాల్గొన్నారు.